Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 331 పేజీలు 8 వెల : 5 బుధవారం 07 మే 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు**

**ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు**

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖాండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు.

# సిఆర్‌డిఎ సమావేశంలో కీలక నిర్ణయాలు

**మంత్రుల కమిటీలోనూ పలు అంశాలపైచర్చ**

**ఆయా సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం**

**వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ**



అమరావతి: అమరావతిలో ఇప్పటి వరకు 1050 ఎకరాల మేర వివిధ సంస్థలకు భూకేటాయింపులు జరిగాయని మంత్రి నారాయణ తెలిపారు. సీఆర్డీఏ 47వ సమావేశానికి ముందు మంత్రుల కమిటీ- సమావేశమై భూకేటాయింపులపై నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఆ నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. లా యూనివర్సిటీకి 50 ఎకరాలు, క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీకి 6 ఎకరాలు, ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్‌క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్‌కు 0.40 ఎకరాలు, ఐఆర్‌సీటీసీకి ఎకరం భూమిని కేటాయిస్తూ మంత్రుల కమిటీ- నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో జరిగిన కీలక నిర్ణయాలను మంత్రి నారాయణ వెల్లడించారు. సీఆర్డీఏ 47వ ఆథారిటీతో పాటు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం కూడా జరిగిందన్నారు. 2014- 19లో గెజిటెడ్ ఆఫీసర్స్ క్వార్టర్స్ కు సంబంధించి రూ. 514 కోట్ల టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.. నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల క్వార్టర్లకు సంబంధించిన టెండర్లకు సైతం సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.. సీడ్ యాక్సిస్ రోడ్ లో ఆదనపు రోడ్ల టెండర్లకు కూడా సీఆర్డీఏ ఆమోదించింది.. అలాగే, నాన్ గెజిటెడ్ 9 టవర్లకు 506.67 కోట్ల రూపాయలు.. మరో 12 టవర్లకు రూ. 517 కోట్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపగా.. మొత్తం రూ. 1732.31 కోట్ల టెండర్లకు సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక, మంత్రివర్గ ఉపసంఘం లా యూనివర్సిటీకి 55 ఎకరాల భూ కేటాయింపులు చేసినట్లు నారాయణ చెప్పారు. క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ కళాశాల కోసం 15 ఎకరాలకు అదనంగా మరో 6 ఎకరాలు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. అలాగే, కోస్టల్ బ్యాంక్ కు 0.4 ఎకరాలు, ఐఆర్సీటీసీకి ఎకరం, ఇన్కమ్ టాక్స్ కి 0.78 ఎకరాల భూమి కేటాయించినట్లు- పేర్కొన్నారు. అయితే, మొత్తం 7 సంస్థలకు మంగళవారం స్థలాల కేటాయింపు చేశామన్నారు. అంతకు ముందు 64 సంస్థలకు కేటాయింపులు చేయగా.. మొత్తం 71 సంస్థలకు 1050 ఎకరాల భూమి ఇవ్వడం జరిగిందని మంత్రి నారాయణ వెల్లడించారు. గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని నారాయణ వెల్లడించారు.



2వ

# మేం శాంతినే కోరుకుంటున్నాం

**చర్చలు చేయాల్సి వస్తే ముందుకు వస్తాం**

**కాదనుకుంటే యుద్ధానికైనా సిద్ధమే**

**మరోమారు నోరు పారేసుకున్న బిలావల్**

భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు.



# అటవీ భూములపై సమాధానం చెప్పండి

అమరావతి: వైసీపీ ప్రభుత్వ హయాంలో సకల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆనాడు అధికారం ఉందని ఎగిరిపడిన తాడేపల్లి క్లర్క్..ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు అంటూ ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు నాయుడుపైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి... 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్.. తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడని అన్నారు. అటవీ భూములు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.



# సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ

అమరావతి: ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

# దేవాలయాల్లో వరుస ఘటనలు



**భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

అమరావతి:ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.



2వ

# కొత్త రేషన్ కార్డుల జారీకి నేటి నుంచి దరఖాస్తులు

**క్యూఆర్ కోడ్‌తో కొత్త కార్డుల జారీ**

**మార్పులు,చేర్పులకు కూడా అవకాశం: నాదెండ్ల**



2వ

# మెట్టు మార్గంలో మరిన్ని సౌకర్యాలు

**టోకెన్లు ఇచ్చే కౌంటర్లు పెంచుతాం**

**టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి**

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

హైదరాబాద్:గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవుపలికారు. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు
చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిందని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు-న్నావా కేటీ-ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు- అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు- కాదు.. రూ.27 కోట్లే. కేటీ-ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. మీరు దోచుకున్నంత దేశంలో ఎవరూ దోచుకోలేదు. కేటీ-ఆర్‌కు సిగ్గు శరం లేదు. కాళేశ్వరంలో ఓ అధికారి జైలుకి వెళ్ళాడు. మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన. నీ పగటి కలలు నెరవేరవు. రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు.

## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్‌తో పాటు- అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల పక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు-, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు- ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

హైదరాబాద్: తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ-ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపేక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు- ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు.

# అందాల పోటీలపై విమర్శలు

### కొట్టి పారేసిన మంత్రి జూపల్లి



హైదరాబాద్: హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర
ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన
కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు.

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపిం చారు. బీఆర్ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు- వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు.
వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు- స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

## మేం శాంతినే కోరుకుంటున్నాం

ఇస్లామాబాద్: పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలుచేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం
కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు.
భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. యుద్ధంపై ఇష్టంతో కాదు, స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్టో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనని అంగీకరించాడు. అయితే, అది ముగిసిన అధ్యాయమని.. అది తమ చరిత్రలో ఒక దురదృష్ట భాగమంటూ పేర్కొన్నాడు. ఉగ్రవాదానికి పాక్ బాధిత దేశమని, దాన్ని ఎన్నడూ ప్రోత్సహించలేదన్నాడు. మరోవైపు భారత్‌కు వ్యతిరేకంగా భద్రతా మండలిలో తీర్మానం చేయించాలన్న పాక్ యత్నాలు మరోసారి బెడిసికొట్టాయి. ఫలితంగా దాయాదికే సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదురయ్యాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలని తేల్చిచెప్పాయి. పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను ప్రశ్నించాయి. అంతేకాదు.. మతం ఆధారంగా అమాయకులను చంపడంపై ఆందోళన వ్యక్తంచేశాయి. భారత్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించు కోవాలని పాకిస్థాన్‌కు చాలా దేశాలు ఇప్పటికే సలహా ఇచ్చాయి. అయితే వేటినీ ఖాతరు చేయకుండా యుద్ధ ప్రేలాపనలు పేలుతున్నారు.

## ఆర్టీసీ సమ్మె వాయిదా

**హైదరాబాద్:** తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు-న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు- సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుదీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు- పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి-టైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు- తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు- వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి నేటి నుంచి దరఖాస్తులు

అమరావతి: రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు. రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. అని మనోహర్ పేర్కొన్నారు.అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## మెట్టు మార్గంలో మరిన్ని సౌకర్యాలు

**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయందృష్టికి వచ్చిన నేపథ్యంలో.. తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి మంగళవారం కాలినడక మార్గంలో పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. శ్రీవారి మెట్టు మార్గంలో దర్శనానికి సంబంధించి టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుంచి సరైన సహకారం లేదనే విషయం బోర్డు దృష్టికి వచ్చిందన్నారు. తితిదే కల్పిస్తోన్న సౌకర్యాలను ఆటోవాలాలు తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని, భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు- ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. శ్రీవారి మెట్టు- మార్గంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించి.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడం, టోకెన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇదిలావుంటే తిరుమలలో బుధవారం తితిదే పాలకమండలి అత్యవసరంగా సమావేశం కానుంది. ఉదయం 11గంటలకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి బోర్డు తీర్మానాలు చేయనుంది.

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా



హైదరాబాద్: ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఇన్నేళ్లుగా
నాతో పాటు ఉండి ధైర్యం చెప్పిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన ఓబులాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. అతడితో పాటు- మరో నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నాంపల్లి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. 2004 నుంచి 2009 మధ్య వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్లో సబితా గనుల శాఖ మంత్రిగా పని చేశారు. సబితా హయాంలోనే ఓబులాపురం మైనింగ్ స్కామ్ వెలుగు చూడటంతో సీబీఐ అధికారులు ఆమెను కూడా కేసులో నిందితురాలిగా చేర్చారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్ధానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడిద్ద ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మొహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది.

పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది.

ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు.

పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్ధంగానే ఉందని కూడా గుర్తించాలి.

# వేలం పాటలో భారీగా పెరిగిన ఆదాయం.

## ఈవో సాయి కుమార్

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 6



నందికొట్కూరు పట్టణంలోని శ్రీ సుంకుల పరమేశ్వరి దేవాలయం సముదాయంలో ఏడాది పాటు దుకాణాల నిర్వహణ వేలంలో రూ. 8లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈవో సాయి కుమార్ తెలిపారు.ఆలయ పరిసరాల్లోని ఖాళీ స్థలాలకు మూడు సంవత్సరాల కాల పరిమితి కింద మంగళవారం పట్టణంలోని శ్రీ సుంకుల పరమేశ్వరి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కార్యనిర్వహణ అధికారి సాయికుమార్ సమక్షంలో ఆలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన బహిరంగ వేలాల్లో ఆలయానికి తూర్పు వైపు నున్న ఖాళీ స్థలమును రూ. 6.5 లక్షలకు బహిరంగ వేలం పాట ద్వారా శివకుమార్ దక్కించుకున్నారని ఈవో చెప్పారు.అలాగే. ఆలయానికి పడమర పక్కన ఉన్న ఖాళీ స్థలమును శ్రీరామ థియేటర్ యజమాని ఎం. రామిరెడ్డి రూ. 13.8 లక్షలకు బహిరంగ వేలంలో దక్కించుకొన్నట్లు ఈవో తెలిపారు. అయితే ఆలయ పరిసరాల్లోని షాపులకు నిర్వహించిన బహిరంగ వేలాల్లో చాలా మంది వ్యాపారులు ధరావత్తు చెల్లించి పోటీలో పాల్గొనడంతో పోటీ పెరిగింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత మధ్య వేలాలు జరిగాయి.గత ఏడాది వేలం పాటలో దాదాపు రూ. 11.70 లక్షలు వేలం పాట జరుగగా ఈ ఏడాది 2025 నుంచి 2028వరకు మూడు సంవత్సరాలకు రూ. 19.13 లక్షలు వేలం పాట జరిగింది. దీనితో దేవస్థానానికి ఏడాదికి దాదాపు రూ. 8లక్షలు ఆదాయం పెరిగింది.వేలం పాటలో వచ్చిన ఆదాయంను బ్యాంకులో డిపాజిట్ చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయ అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని ఈవో సాయికుమార్ తెలిపారు.వేలంపాటలో ఎలాంటి అవాంచనియా సంఘటనలు జరగకుండా నందికొట్కూరు పట్టణ ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో బందోబస్త్ చర్యలు చేపట్టారు . కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# పది టాపర్లకు ఎమ్మెల్యే అభినందనలు.

ఉత్తేజిత ప్రతినిధి... నందికొట్కూరు: మే 5



పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మండలం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సోమవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అభినందించారు.మండల కేంద్రం కొత్తపల్లి లోని శ్రీ రాజరాజేశ్వరి హైస్కూల్ నందు 10వ తరగతి ఫలితాలలో బోరెడ్డి ప్రవళిక 582 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది
574 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో బోరెడ్డి దీపిక, 555 మార్కులతో మండల తృతీయ స్థానంలో నరాల ఉషశ్రీ లు నిలిచారు. విద్యార్థులకు ఎమ్మెల్యే జయసూర్య చేతుల మీదుగా మేమేంటోలు అందచేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు చట్టాలపై అవగాహన ఉండాలి



## మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ

నందికొట్కూరు మే 6 ఉత్తేజిత ప్రతినిధి




కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు మంగళవారం స్థానిక జై కిసాన్ పార్కులో నందికొట్కూర్ సీనియర్ సివిల్ జడ్జి ఏ శోభారాణి ఆదేశాల మేరకు నందికొట్కూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మికులకు అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ పాల్గొని కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఏ దేశ ప్రగతినైనా నిర్దేశించే సత్తా కార్మిక వర్గానికి ఉంటుందని అన్నారు. కార్మికులకు సౌకర్యవంతమైన పని గంటలు, పని వాతావరణం, వేతనాలు అందిస్తే వారు దేశ ప్రగతికి తోడ్పాటునందిస్తారని అన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలన్నారు. వ్యసనాలకు బానిసై వారి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. అలాగే కార్మికులు ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలో ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వెంకటరమణ సోషల్ వర్కర్ డి శోభారాణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అందాల పోటీలపై విమర్శలు కొట్టి పారేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్: హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర
ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళు ్లగా రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో
నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు.

తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్‌కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్‌లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌కు అమరావతి నాగపూర్‌లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్‌లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి.

# చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే మెగా టెక్స్ టైల్స్ పార్క్ భూమి పూజను స్వాగతిస్తున్నాం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు మే 6 మంగళవారం నియోజకవర్గ చేనేత కార్మికుల చిరకాల కోరిక అయినా మెగా టెక్స్ టైల్స్ పార్క్ కు ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీ.వీ.జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బనవాసి ఫారంలో జరిగే భూమి పూజ కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) స్వాగతిస్తుందని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు.
అనంతరం సిపిఐ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో దాదాపు 25వేల మంది కార్మికులు చేనేత రంగం మీద ఆధారపడి జీవనం గడుపుతున్నాయని వారు గుర్తు చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత రంగంపై ఆధారపడి పనిచేస్తున్న చేనేత కార్మికులకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ,జీవనాన్ని గడుపు లేక చాలామంది చేనేత కార్మికుల ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని,పొట్టకూటి కోసం చేనేత కార్మికులు వివిధ రంగాల్లో పని చేస్తున్నారని తెలిపారు.
గతంలో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని టెక్స్ టైల్ మార్కును ఏర్పాటు చేయాలని మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి గారి ఆశయాన్ని,ఆయన కుమారుడు బివి జయ నాగేశ్వర్ రెడ్డి నెరవేరుస్తున్నారని గుర్తు చేశారు. మెగా టెక్స్ టైల్స్ పార్కు కేవలం భూమి పూజకే పరిమితం చేయకుండా,త్వరగా నిర్మాణం పూర్తిచేసి, వేలాదిమంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా ఉండాలని సిపిఐగా ఆకాంక్షిస్తుంది. ఈ సమావేశంలో సిపిఐ మంత్రాలయం నియోజవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్, నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్, కాజా, నరసింహులు, నాగరాజు,

# మైనర్లు వాహనాలు నడిపోతే చర్యలు తప్పవు





**హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి**

**శాతనకోట పల్లె నిద్రలో పాల్గొన్న ఎస్ఐ**

**బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ తిరుపాలు**

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 6 -:

మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ పూజారి తిరుపాలు సూచించారు. మంగళవారం కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు మండల పరిధిలోని శాతన కోట గ్రామంలో పల్లె నిద్రలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సరే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణ దిశగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**ఎన్ సి డి సర్వే ప్రతి మనిషి యొక్క బేసిక్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవడం కోసమే**

**సచివాలయం సిబ్బంది ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలి : రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జ్ అధికారి ఎం టి కృష్ణబాబులి జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,మే 6 :



క్యాన్సర్ నివారణ దిశగా ప్రతి ఒక్కరికి అవగాహన, ఎన్ సి డి సర్వే ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జ్ అధికారి ఎం టి కృష్ణబాబు తెలిపారు. మంగళవారం తనపల్లెలోని స్వయం సహాయక సంఘాల భవనాన్ని, సచివాలయం ను రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి ఎం. టి కృష్ణబాబు, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనర్ ఇన్చార్జి అధికారి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు రుణాలను సంబంధించిన అంశాలు కాకుండా ఆరోగ్యపరమైన అంశాలపై కూడా సమావేశంలో చర్చించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులే కాకుండా వైద్య సిబ్బంది కూడా హాజరై ఆరోగ్యపర అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సీజన్ వ్యాధులు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు అందజేస్తున్న కిట్స్ ను సద్వినియోగం చేసుకునేలా ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం లు, ఎన్ సి డి లు సర్వే ప్రక్రియలో చేస్తున్నటువంటి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించి సరైన డేటా తీసుకుంటున్నారో లేదో అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఎన్ సి డి సర్వే ప్రతి మనిషి యొక్క బేసిక్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవడం కోసమేనని, కావున వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.
రక్తహీనత నివారణ దిశగా ఐరన్ మాత్రలు రెగ్యులర్ గా అందేలా చూడాలని తెలిపారు. క్యాన్సర్ నివారణ దిశగా అవగాహన కల్పించడంతో పాటు పొగాకు, సిగరెట్ వంటి హానికర మత్తు పదార్థాలు వాడడం వలన జరిగే నష్టం కూడా ప్రజలకు తెలియజేయన్నారు. ప్రారంభ దశలోని క్యాన్సర్ ను గుర్తించి నివారణ దిశగా ..జిల్లాలో మరెన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు.
అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జి తనపల్లి సచివాలయం తనిఖీ చేసి సచివాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది అందిస్తున్నటువంటి సేవలను ఆరా తీశారు. %ా% 4 సర్వే ప్రక్రియ మరియు గుర్తించిన డేటా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కార దిశగా కృషిచేయాలని సచివాల సిబ్బందినీ ఆదేశించారు. పెన్షన్ పంపిణీ, హౌసింగ్, రీసర్వే, తదితరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గత రిసర్వే లో ఉన్న దొర్లిన తప్పులను సరిదిద్దేలా పక్కా గా మళ్ళీ రిసర్వే చేపడుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి కి తెలిపారు. జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఎన్ సి డి సర్వే ద్వారా కూడా ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన తో పాటు నివారణ మార్గాలను వైద్య సిబ్బంది తెలియ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీటి పత్తి విత్తనాలకు హెచ్.టి పరీక్షలు నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి.

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ మే 6



సి.బెళగల్ మండలంలోని విత్తన దుకాణాలను మండల అధికారి జి.మల్లేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విత్తన దుకాణాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బిటి పత్తి విత్తనాలలో %HT (Herbicide Tolerance Test%). కలుపు నివారణ నాశిని నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వం వారు ఇచ్చిన కిట్ల ద్వారా కిసాన్ మాల్, శివ సాయి ఫర్టిలైజర్, ఓం శ్రీ నాగ సాయి ఏజెన్సీస్, మరియు విశ్వజిత్ ట్రేడర్స్ నందు పరీక్షలు నిర్వహించడం జరిగినదని, ఈ పరీక్షలో నెగెటివ్ గా నిర్ధారించబడిందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఆ తర్వాత బీటీ పత్తి విత్తనాలను సేకరించి తిరుపతి ల్యాబ్ నకు పంపుతున్నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు డీలర్ సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**మే 11 నుండి 13వ తేదీ వరకు వసంతోత్సవాలు**

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మే 06.



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు.అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారుశ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. ఇందుకోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు.ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.ఈ ఉత్సవాల కారణంగా మే 11 నుండి 13వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ జీ.రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు శ్రీ చలపతి, సుబ్బరాయుడు, ప్రసాద్, ఏవీఎస్వో శ్రీ జీ.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులతో ఎక్సైజ్ అధికారుల సమావేశం ..!

**- నాటు సారా నిర్మూలనకై నవోదయ 2.0..!**

**- ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు**

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 6




-: నాటు సారాను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయ 2. 0 అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని నంద్యాల అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శ్రీదేవి , నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని అల్వాల కళ్యాణ మండపంలో నందికొట్కూరు కిరాణా మర్చంట్ అసోసియేషన్, నిత్యావసరాలు హోల్ సెల్ డీలర్స్ సభ్యులతో అసోసియేషన్ ప్రెసిడెంట్ మన్సూర్ అహమ్మద్ అధ్యక్షతన నంద్యాల అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ రామాంజనేయులు, ఎస్.ఐలు జఫరుల్లాహ్, భాష్యం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
నాటు సారా తయారీకి ప్రధాన వనరు బెల్లం కావున బెల్లము అమ్మకంలో నియంత్రణ పాటించాలని బెల్లం వ్యాపారులకు సూచించారు .నందికొట్కూరు మండల పరిధిలోని కోళ్ల బావాపురం ,నీలిషికారి కాలనీ నాటుసారా తయారీ కేంద్రాలుగా ఉన్నాయని , ఇక్కడ నివసిస్తున్న ప్రజలు నాటుసారా తయారీ అనేది వ్యాపారంగా కలిగి ఉండి విచ్చలవిడిగా నాటు సారాయి తయారుచేసి చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేయడం వివిధ గ్రామాలకు వెళ్లి నాటు సారా అమ్మడం వ్యాపారం కలిగి ఉన్నటువంటి వ్యక్తులు వారిలో మార్పు తీసుకురావడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.%ా% అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే నందికొట్కూరులో ఉన్నటువంటి బెల్లం వ్యాపారస్తులకు నాటుసారా తయారీకి ప్రధాన వనరు అయినటువంటి బెల్లం మీద అవగాహన కల్పించాలని ఉద్దేశంతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు .నాటుసారా తయారు చేసే వ్యక్తులకు బెల్లము అమ్మకాలు చేయరాదని, గర్ రూల్స్ 1968 ప్రకారం లైసెన్సు పొందిన ప్రతి వ్యాపారి బెల్లము క్రయవిక్రయాల వివరాలు ఎప్పటికప్పుడు సంబంధిత శాఖ వారికి అందించాలని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు 10 కేజీలకు మించి ఒక వ్యక్తికి బెల్లము అమ్మరాదని సూచించారు. అంతేగాక దుకాణాలలో 100 కేజీ లకు మించి బెల్లము నిల్వ చేయరాదన్నారు.ప్రతి వ్యాపారి ఎక్సైజ్ అధికారులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అసోషియేషన్ అధ్యక్షులు వజీర్ బాష, గౌరవ అధ్యక్షులు నగేష్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ సతీష్ కుమార్పాల్గొన్నారు..

# శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం - టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు

తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, మే 06.



తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియడంతో టిటిడి అదనపు శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మంలతో కలిసి ఆయన మంగళవారం తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవారి మెట్టు మార్గంలో టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుండి సరైన సహకారం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోవాలాలు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు, భక్తుల నుండి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుని, మరింత మెరుగైన పటిష్టమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుండి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడాన్ని మరియు టోకన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి పటిష్ట సౌకర్యాలు కల్పిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, మనోహరం, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాలల లోకం పుస్తకావిష్కరణ

**బాల బందు , కవి డాక్టర్ గద్వాల సోమన్న అరవై తొమ్మిదవ పుస్తకం ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్ ..**

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది



. ఎమ్మిగనూరు మే 6 మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పని చేస్తూ బాల సాహిత్యం పై ఆసక్తి తో ఆయన వ్రాసిన డెబ్బైవ పుస్తకం బాలల లోకం అను పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ పాల్ చేతులమీదుగా ఆవిష్కరించారు .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఉంటూ అందులోనూ గణత ఉపాధ్యాయునిగా ఉంటూ తెలుగు సాహిత్యం పై పట్టు సాధించి బాల సాహిత్యం లో డెబ్బై పుస్తకాలు వ్రాయడం అభినందనీయం అని , ఈ విషయం గద్వాల సోమన్న ను అభినందిస్తున్నామని తెలిపారు .
ఈ కార్యక్రమం లో జిల్లా ఉప విద్యాధికారి వెంకట సుబ్బా రెడ్డి , ఎంఈవోలు రామూర్తి , సువర్ణాల సునీయం , బి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు జి భాస్కర్ , ఆరెకంటి భాస్కర్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముగతి ప్రతాప్ కుమార్ , ఎమ్మిగనూరు ఎంఆర్పీస్ ఇన్చార్జ్ కడిమెట్ల గిద్దయ్య , జా మా హ సం నాయకంటి అంజినేయులు , ఇబ్రాహీంపురం రాజు తదితరులు పాల్గొన్నారు .



ఆంధ్రప్రదేశ్: స్కూల్ స్టూడెంట్స్‌కు చంద్రబాబు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యార్థులకు భారం తగ్గనుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని ఇప్పుడు మంత్రిగా ఉన్న నారా లోకేష్ తీర్చేశారు. స్కూల్ పిల్లలు అధిక బరువు కలిగిన పాఠ్యపుస్తకాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని గుర్తించిన నారా లోకేష్.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల బ్యాగ్ బరువు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే తాజాగా బ్యాగ్ బరువును తగ్గించేశారు.

# విద్యార్థులకు ఇబ్బంది తప్పినట్లే...

ఆంధ్రప్రదేశ్: ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో స్కూల్ సెలవులు కొనసాగుతున్నాయి. మరో నెలరోజుల్లో మళ్లీ స్కూళ్లు పునఃప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలోనే వచ్చే అకడమిక్ ఇయర్ గురించి.. కూటమి ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ తీవ్ర కసరత్తు చేస్తోంది. పాఠశాలలు ప్రారంభమై, పాఠాలు మొదలుపెట్టిన తర్వాత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసే విధానానికి స్వస్తి చెప్పి.. బడులు తెరిచేలోగానే పుస్తకాలను ఆయా స్కూళ్లకు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయితే గతంలో లాగా కాకుండా ఈసారి పుస్తకాల బరువును తగ్గించి.. పిల్లలకు అందించనున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా స్కూల్ పిల్లల బ్యాగుల బరువు తగ్గిస్తామని.. ప్రస్తుతం ఏపీ విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ చెప్పిన విధంగానే ఇప్పుడు పుస్తకాల బరువును తగ్గించేశారు.

ఈ నేపథ్యంలోనే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మారిపోయిన కొత్త పాఠ్యపుస్తకాలు.. తాజాగా మండల విద్యా వనరుల కేంద్రాలకు అధికారులు చేర్చారు. అయితే పుస్తకాల బరువును తగ్గించేందుకు ఈసారి విద్యాశాఖ అధికారులు తీవ్రంగా కృషి చేశారు. ఇక 1, 2వ తరగతులకు సంబంధించి తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులను అన్నీ కలిపి ఒకే పాఠ్యపుస్తకంలో



ముద్రించారు. దీంతో అనవసరమైన భారం విద్యార్థులకు తప్పనుంది. ఇలా చేయడం వల్ల ఇక నుంచి విద్యార్థులు.. అన్ని సబ్జెక్టులు కలిపి కేవలం 2 పుస్తకాలు మాత్రమే తమ స్కూల్ బ్యాగులో తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇలా సెమిస్టర్‌ల వారీగా ఏటా 2 సార్లు పుస్తకాలను అందించనున్నారు.

ఇందులో భాగంగానే 3, 4, 5వ తరగతులకు సంబంధించి సెమిస్టర్-1 పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లను అన్ని మండలాలకు పంపిణీ చేశారు. వీటిలో తెలుగు-ఇంగ్లీష్ ఒక దాంట్లో.. మ్యాథ్స్-ఈవీఎస్ మరో దాంట్లో ఉన్న పుస్తకాలను ముద్రించారు. గతంలో 3, 4, 5వ తరగతులకు సంబంధించి 4 పాఠ్యపుస్తకాలు, 4 వర్క్‌బుక్‌లు ఉండేవి. దీంతో మొత్తం కలిపి ఒక్క విద్యార్థి 8 పుస్తకాలను నిత్యం స్కూలుకు మోసుకెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు మారిన కొత్త విధానంలో తెలుగు-ఇంగ్లీష్ ఒక పుస్తకంలో.. మ్యాథ్స్-ఈవీఎస్ మరో బుక్‌లో ఉంటాయి. ఇక వాటి వర్క్‌బుక్‌లను కూడా అలాగే ముద్రించారు. అంటే గతంలో 8 పుస్తకాలు తీసుకెళ్లే స్థానంలో ఇప్పుడు 3 పుస్తకాలు మాత్రమే తీసుకెళ్లే వెసులుబాటు కల్పించారు. ఇలా చేయడం వల్ల పుస్తకాల భారం నుంచి స్కూల్ విద్యార్థులను రక్షించవచ్చని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగానే స్కూల్ విద్యార్థుల పుస్తకాల భారం గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న పిల్లలు.. తమ పుస్తకాల భారాన్ని భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. స్కూల్ స్టూడెంట్స్‌కు పుస్తకాల బ్యాగ్ బరువును తగ్గిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని అమలు చేసే పనిలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# నీడ కొద్దిసేపు మాయం కానుంది...

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లో ఖగోళ అద్భుతం చోటుచేసుకోనుంది. నేటి నుండి కొన్ని రోజుల పాటు మధ్యాహ్నం వేళ రెండు నిమిషాల పాటు నీడ కనిపించకుండా పోతుంది. సూర్యకాంతి లంబంగా పడటం వల్ల ఈ 'జీరో షాడో' ఏర్పడుతుందని ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్స్ సర్చ్ క్యాంపెయిన్ కన్వీనర్ మేకా సుసత్యరేఖ తెలిపారు. భూమి వంపు కారణంగా సూర్యుడు ఉత్తర, దక్షిణ దిశల్లో కదులుతున్నట్లు అనిపిస్తుంది. ఖగోళ శాస్త్రవేత్తలకు ఇది సూర్యుని కదలికను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

ఇవాళ ఖగోళంలో ఒక అద్భుతం జరగనుంది.. ఆంధ్రప్రదేశ్‌లో నేటి నుంచి మనిషి నీడ రెండు నిమిషాల పాటు కనిపించకుండా పోతుంది. ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్స్ సర్చ్ క్యాంపెయిన్ (ఐఏఎస్‌సీ) జాతీయ కన్వీనర్ మేకా సుసత్యరేఖ ఈ విషయాన్ని తెలిపారు. దీనినే 'జీరో షాడో' అంటారని.. సూర్యకాంతి లంబంగా పడటం వల్ల నీడ మాయమవుతుంది అంటున్నారు. సాధారణంగా మనకు నీడ ఒకవైపు కనిపిస్తుంది. కానీ, ఈ రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నీడ కనిపించదు. సూర్యకాంతి మన మీద నిటారుగా పడుతుంది. అందుకే నీడ మాయమవుతుంది అని సుసత్యరేఖ వివరించారు.

'నేటి నుంచి ఈ నెల 14 వరకు మధ్యాహ్నం సమయంలో నీడ రెండు నిమిషాల పాటూ మాయమవుతుంది. భూమి తన అక్షం మీద 23.5 డిగ్రీలు వంపు తిరిగి ఉంది. దీనివల్ల సూర్యుడు ఉత్తర, దక్షిణ దిశల్లో కదులుతున్నట్లు కనిపిస్తుంది. ప్రతి సంవత్సరం రెండుసార్లు కర్కాటక, మకర రేఖల మధ్య ప్రాంతాల్లో సూర్యకిరణాలు నిట్టనిలువుగా పడతాయి. అప్పుడు నిలువుగా ఉండే వస్తువుల నీడ రెండు నిమిషాల వరకు కనిపించదు. భూమి అక్షం 23.5 డిగ్రీలు వంపుగా ఉన్నందున సూర్యుడి చుట్టూ భ్రమణం చేసే సమయంలో సూర్యుని స్థానం ఉత్తర-దక్షిణ దిశల్లో మారుతూ ఉంటుంది. ఏటా రెండు సందర్భాల్లో కర్కాటక, మకరరేఖల మధ్య ఉన్న ప్రదేశాల్లో మధ్యాహ్నం సమయాల్లో సూర్యకిరణాలు భూమిపై సంపూర్ణ లంబంగా పడతాయి. దీనివల్ల నిలువు వస్తువుల నీడ రెండు నిమిషాల వరకు పూర్తిగా మాయమవుతుంది' అని సుసత్యరేఖ అన్నారు.

ఖగోళ శాస్త్రవేత్తలు సూర్యుని కదలికను తెలుసుకోవడానికి ఈ జీరో షాడో ఉపయోగపడుతుందని.. సూర్యుని స్థానాన్ని అధ్యయనం చేయడానికి ఇది చాలా సహాయపడుతుంది అంటున్నారు. ఖగోళ శాస్త్రవేత్తలకు ఇది ఒక ముఖ్యమైన విషయమని వివరించారు. గతంలో కూడా తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఈ జీరో షాడో కనిపించింది. ప్రజలు కూడా ఈ అద్భుతాన్ని ఆసక్తిగా గమనించారు. ఏపీలో తాజాగా ఈ జీరో షాడో పడుతుందని చెప్పడంతో ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# నేను చెప్పినా వినలేదు..

ఆంధ్రప్రదేశ్: మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ వైఎస్ జగన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. విభజన సమయంలో జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేశానని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ ఒక ఆశాజ్యోతి అని అన్నారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను వేధించకూడదని హితవు పలికారు. ముంబై కేసును ఏపీలో విచారించడం సరికాదన్నారు. ఉగ్రవాదంపై కేంద్రం చర్యలను సమర్థించాలని కోరారు. మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని సూచించారు.

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌పై రాజమహేంద్రవరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ విభజన, ఉగ్రవాదం, ఇటీవల పరిణామాల గురించి మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే కక్ష సాధింపు చర్యలు వద్దని చెప్పానని గుర్తు చేశారు. అలాగే ఏపీ పునర్విభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ ఈ విషయంలో ఒక ఆశాజ్యోతి అన్నారు. జగన్ తప్పు చేస్తే జగన్‌ని జైలులో పెట్టాలి.. కానీ ఆ ప్రభుత్వ హయాంలో పనిచేసిన పోలీసులను జైల్లో పెట్టకూడదు అన్నారు. చాలా మంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు తనకు స్నేహితులుగా ఉన్నారని.. వారిలో మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు వారిలో ఒకరని.. అందుకే తాను జైలుకు వెళ్లి ఆంజనేయుల్ని కలిశానన్నారు.



డీజీ స్థాయి అధికారిని జైల్లో పెట్టడం ఇదే మొదటిసారి అని వ్యాఖ్యానించారు అరుణ్‌కుమార్. ముంబై నటి ఫిర్యాదుపై ముంబైలో ఆ కేసు పరిష్కారం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారన్నారు ఉండవల్లి. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం చూపుతుందని.. తాను మరి కొంతకాలం జైల్లో ఉండడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తనతో చెప్పారన్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశానని ఉండవల్లి అరుణ్ కుమార్. ఏపీ పునర్విభజనలో ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి 11 ఏళ్లు పూర్తయిందని గుర్తు చేశారు. ఈ పిటీషన్‌లో మార్పు చేసి ఏపీ పునర్విభజన తప్పు అని నిర్ధారించాలని మళ్లీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేసినట్లు తెలిపారు. 2014 ఫిబ్రవరి 18న పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండానే ఆంధ్రప్రదేశ్ విభజన చేశారని ఆరోపించారు. కేంద్రం ఇప్పటివరకు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని.. ఏపీ ప్రభుత్వం ఒక సీనియర్ న్యాయవాదిని ఏర్పాటు చేసి సుప్రీంకోర్టులో కేసును పర్యవేక్షించాలని కోరారు. ఈ కేసుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక ఆశాజ్యోతి అన్నారు. పవన్ కళ్యాణ్‌కు ఈ విషయంపై లేఖ రాశానని గుర్తు చేశారు.

కేంద్రం ఉగ్రవాదం విషయంలో తీసుకుంటున్న చర్యలను అందరూ సమర్థించాలని కోరారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలన్నారు. భారతదేశంతో యుద్ధం చేసే శక్తి పాకిస్థాన్‌కు లేదని.. యుద్ధం జరిగితే పాకిస్తాన్ నష్టపోతుందన్నారు. భారతదేశంలో మతం ప్రధానమనేది సరికాదని..ఇండియాలో 12 శాతం ముస్లింలు ఉన్నారన్నారు. అటు పాకిస్థాన్‌లో హిందువులు ఒక్క శాతం మాత్రమే ఉన్నారన్నారు. ముస్లింలపై వ్యతిరేకత సరికాదని..కానీ పాకిస్థాన్ ను మాత్రం వ్యతిరేకించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టకూడదని.. పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయన్నారు.

# లిక్కర్ స్కామ్‌తో ప్రస్తుత ఎంపీకి లింక్..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కేశినేని సోదరుల ఆరోపణలతో వేడెక్కాయి. మాజీ ఎంపీ కేశినేని నాని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తూ, ఎంపీ కేశినేని చిన్ని మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన వారితో సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపిం చారు. దీనికి ప్రతిగా చిన్ని స్పందిస్తూ నాని ఆరోపణలను ఖండించారు. పాత విషయాలను వెలికితీసి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వివాదం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కేశినేని బ్రదర్స్ మధ్య వార్ కొనసాగుతోంది. మొన్నటి వరకు ఉర్సా కంపెనీ భూముల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేసిన మాజీ ఎంపీ కేశినేని నాని.. తాజాగా ఎంపీ చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాస్తూ ఓ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఏపీలో సంచలనంగా మారిన మద్యం కుంభకోణంలో అరెస్టైన కీలక వ్యక్తులతో విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి సంబంధాలున్నాయని ఆరోపణలు చేశారు.

కేశినేని చిన్నికి మద్యం స్కామ్‌లో అరెస్టయిన కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన సన్నిహితుడు దిలీప్ పైలాలతో సంబంధాలున్నాయని ఆరోపించారు కేశినేని నాని. 'మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, ఆయన భార్య జానకీ లక్ష్మితో కలిసి ప్రైడ్ ఇన్‌ఫ్రాకాన్ ఎల్ఎల్‌పీ అనే సంస్థలో భాగస్వాములుగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, ప్లాట్ నెం.9, సర్వే నెం.403 చిరునామాతో ఈ సంస్థ నమోదైంది. అలాగే కేసిరెడ్డి, దిలీప్ పైలా నిర్వహిస్తున్న ఇషాన్వి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఇదే చిరునామాతో కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ రెండు సంస్థలు ఒకే అధికారిక ఈ-మెయిల్ ఐడీని వినియోగిస్తున్నాయి.. ఈ రెండు సంస్థల మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టం చేస్తోంది. కేశినేని చిన్ని మద్యం కుంభకోణంతో సంబంధం ఉన్న నిధులను పెద్ద మొత్తంలో అక్రమంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్, విదేశీ కంపెనీలలో పెట్టుబడులుగా మళ్లించారని నాకు సమాచారం ఉంది. ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే జోక్యం చేసుకుని, ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాలి.. వారిపై చర్యలు తీసుకుని న్యాయాన్ని నిలబెట్టాలి' అని కోరారు కేశినేని నాని.

కేశినేని నాని. చేసిన ఆరోపణలకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కౌంటరిచ్చారు. 'కేశినేని నాని నీ నీతిమాలిన ఆరోపణలకు స్పందించాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, మా పార్టీ కేడర్‌కు స్పష్టత ఇవ్వడం కోసమే.. వెన్ను పోటు దారుడు, నయవంచకుడు, నమ్మక ద్రోహీ, జగన్ రెడ్డికి గూఢచారిగా పని చేసిన వ్యక్తివి నువ్వు. నేడు పనిగట్టుకుని చేసే పనికిమాలిన పసలేని ఆరోపణలపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి. నేను క్రియాశీల రాజకీయాల్లో అడుగు పెట్టడానికి ముందు మా సంస్థకు చెందిన ఆస్తి సరిహద్దు లో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంస్థకు చెందిన స్థలం ఉండటం కారణంగా సంయుక్తంగా నిర్మాణం చెపట్టడాడానికి 2021లో రిజిస్టర్ అయిన సంస్థ. దీనికి సంబంధించిన వివరాలు పబ్లిక్ డొమైన్‌లో అందరికి అందుబాటులో ఉండేవే' అన్నారు.

'క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని నిర్ణయం తీసుకున్న తర్వాత కేసిరెడ్డి సంస్థతో ఎటువంటి నిర్మాణాలు జరపకుండా ఆనాడే నిర్ణయం తీసుకోడం జరిగింది. ఆ నిర్ణయం కారణంగా ఆర్థికంగా నష్టపోవడం జరిగింది.. అమెరికా, దుబాయ్ కంపెనీలు అంటూ నాని సృష్టించిన ఫేక్ కంపెనీలను నిరూపించాల్సిన భాధ్యత.. నాపై ఆరోపణలు చేసిన వారిపైనే ఉంటుంది. జగన్ రెడ్డి లాంటి కాలకేయుడు పాలనలో కన్నతల్లి లాంటి పార్టీని వెన్ను పోటు పొడిచి.. జే గ్యాంగ్‌తో కుట్రపన్ని ఈ సదరు 'పెద్ద' చిమ్మిన విషం ప్రజలు, పార్టీ మరువలేదు. నీలో సత్తా ఉంటే నాకు కేసిరెడ్డికి మధ్య ఆర్థిక లావాదేవీలను నిరూపించు.. లేదంటే ఉత్తరాల పేరుతో ఉత్త చెత్త కట్టిపెట్టు' అన్నారు చిన్ని.

# అన్నదాత సుఖీభవ పథకం వారందరికి వర్తించదు..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెటుకుంటూ, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధమైంది. ప్రతి రైతు కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందుతుంది. కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అర్హులైన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఈ పథకం రాష్ట్రంలోని రైతుల జీవితాల్లో వెలుగులు నింపనుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేయగా.. ఈ నెలలో మరో రెండు హామీల (రెండు పథకాలు)ను నెరవేర్చేందుకు సిద్ధమైంది. ఈ రెండు పథకాల్లో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ.. ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20వేలు సాయం అందిస్తారు. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ.20వేలల్లో 'పీఎం కిసాన్' పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. ఈ పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను వ్యవసాయ శాఖ విడుదల చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే.

ఈ అన్నదాత సుఖీభవ పథకాన్ని భార్య, భర్త, పిల్లలు ఒక కుటుంబంగా పరిగణిస్తారు. పెళ్లయిన పిల్లలను వేరే కుటుంబంగా చూస్తారు.. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమలకు సంబంధించిన పంటలు సాగు చేసేవారు కూడా ఈ పథకానికి అర్హులే అని ప్రభుత్వం తెలిపింది. కానీ ఆర్థికంగా బాగా ఉన్నవారికి ఈ పథకం వర్తించదు. 'రాష్ట్రవ్యాప్తంగా మాజీ, ప్రస్తుత లోక్‌సభ.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ ఛైర్ పర్సన్లు వంటి రాజ్యాంగబద్ధ పదవులు నిర్వహించిన లేదా నిర్వహిస్తున్న వారు ఈ పథకానికి అర్హులు కాదు' అని అధికారులు తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసేవారు, స్థానిక సంస్థల్లో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేవారు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు కాదు. ఇటు నెలకు రూ.10 వేలు లేదా అంతకంటే ఎక్కువ పెన్షన్ తీసుకునే వారు అనర్హులే. అయితే మల్టీ టాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్ డి ఉద్యోగులకు



మినహాయింపు ఉంది.. ఈ పథకానికి అర్హులే.

జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందని.. అందుకే . ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ కార్యకర్తలకు సూచించారు. తల్లికి వందనంపథకం కింద చదువుకునే పిల్లలకు స్కూళ్లు ప్రారంభించే ముందు రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో మిగిలిన చాలా కార్పొరేషన్లకు ఛైర్మన్లు, డైరెక్టర్లను నియమించామని, మిగిలిన నామినేటెడ్ పోస్టులను కూడా త్వరలో భర్తీ చేస్తామని చంద్రబాబు తెలిపారు.

# జూన్ 12న ఉచితంగా ఇస్తారు..



ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు బ్యాగుల మోత నుంచి విముక్తి కల్పించనుంది. జూన్ నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థుల పుస్తకాల బరువు తగ్గనుంది. పాఠ్యపుస్తకాలలో మార్పులు చేసి.. కొన్ని సబ్జెక్టులను కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. ఈ నిర్ణయంతో విద్యార్థులు మోసే పుస్తకాల సంఖ్య తగ్గుతుంది అంటున్నారు. ఇప్పటికే కొత్త పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రాలకు చేరుతుండగా.. స్కూళ్లు తెరిచే రోజునే విద్యార్థులకు కొత్త పుస్తకాలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త మార్పుల ప్రకారం, 1, 2 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులను కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. వాటికి సంబంధించిన వర్క్‌బుక్‌లను కూడా కలిపి ఒక పుస్తకంగా ముద్రించారు. అంటే ఇకపై విద్యార్థులు కేవలం రెండు పుస్తకాలు మాత్రమే మోయాల్సి ఉంటుంది అంటున్నారు. ఈ విధానాన్ని సెమిస్టర్ల వారీగా అమలు చేస్తారు.. ప్రతి ఏటా రెండుసార్లు పుస్తకాలు ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 3, 4, 5 తరగతుల విద్యార్థులు నాలుగు టెక్ట్స్ బుక్స్, నాలుగు వర్క్‌బుక్‌లు కలిపి మొత్తం ఎనిమిది బుక్స్ మోయాల్సి వచ్చేది. ఇప్పుడు కొత్త విధానంలో తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులను ఒక బుక్‌లో.. గణితం, ఈవీఎస్ సబ్జెక్టులను మరొక పుస్తకంలో ముద్రించారు. వాటి వర్క్‌బుక్‌లను కూడా అదే విధంగా ముద్రించారు. దీనివల్ల విద్యార్థులు మోసే పుస్తకాల సంఖ్య నాలుగుకు తగ్గింది. 6, 7 తరగతుల విషయానికి వస్తే.. తెలుగు, ఇంగ్లీస్, హిందీ ఒక పుస్తకంగా.. గణితం, సైన్స్, సోషల్ వేర్వేరుగా ముద్రించారు. అలాగే 8, 9 తరగతుల విద్యార్థులకు.. భౌతిక, జీవ శాస్త్రాలు కలిపి ఒక పుస్తకంగా.. జియోగ్రఫీ, చరిత్ర, రాజకీయ జీవిత పాఠ్యాంశాలు ఒకే బుక్‌లో ఉంటాయి. గణితం మాత్రం ప్రత్యేకంగా ఉంటుంది.

ఇక 10వ తరగతి విద్యార్థులకు మాత్రం పది పాఠ్యపుస్తకాలు ఉంటాయి. ఈసారి చాలా సబ్జెక్టులను కలపడంతో విద్యార్థులకు బ్యాగుల మోత భారం ఉండదని అధికారులు చెబుతున్నారు. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, షూస్ కలిపి కిట్‌ల రూపంలో ఉచితంగా అందిస్తారు. అవసరమైన విద్యాకిట్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచారు అధికారులు. విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగ్, వర్క్‌బుక్, టెస్ట్ బుక్, నోట్‌బుక్ డిస్టనరీతో కలిసి కిట్‌ను అందజేస్తారు.

# వందేభారత్ రైలు.. నరసాపురం వరకు....



ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లో వందేభారత్ రైలుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉమ్మడి జిల్లాలో ఎన్నో రోజులుగా ప్రజలకు ఎదురు చూపులకు పుల్‌స్టాప్ పడనుంది. చాలా కాలంగా నరసాపురంవాసులు ఎదురుచూస్తున్న వందే భారత్ రైలు త్వరలో పరుగులు తీయనుంది. అందుకు తగ్గట్టుగా నరసాపురం స్టేషన్‌లో పనులు వేగంగా జరుగుతున్నాయి. రైల్వే బోర్డు అనుమతి రాగానే నరసాపురం-చెన్నై మధ్య ఈ రైలు పరుగులు తీయనుంది. ప్రస్తుతం చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును విజయవాడలో ఎక్కువసేపు ఉంచడం వల్ల మిగిలిన రైళ్లకు ఇబ్బంది కలుగుతోంది.. ఈ క్రమంలో అందుకే ఈ రైలును నరసాపురం వరకు పొడిగించాలని రైల్వే శాఖ ఆలోచన చేస్తోంది.

ఇటీవల కాలంలో విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైళ్ల సంఖ్య పెరిగింది. ఈ క్రమంలో ప్లాట్‌ఫామ్ ఖాళీ లేకపోవడంతో కొన్ని రైళ్లను సిగ్నల్ వచ్చే వరకు లూప్‌లైన్‌లో ఉంచుతున్నారు. కారణంగా రైళ్ల సమయాలు మారుతున్నాయి.. ఈ అంశాలను గమనించిన రైల్వే అధికారులు.. ఈ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. అందుకే వందే భారత్ రైలును భీమవరం వరకు పొడిగించాలని ముందుగా భావించారు. అయితే భీమవరం స్టేషన్‌లో నిర్వహణ సిబ్బంది లేకపోవడంతో.. భోగీల్లో నీళ్లు నింపే పైప్‌లైన్లు కూడా లేవు. అందుకే ఈ వందేభారత్ రైలును భీమవరం వరకు పొడిగించడం సాధ్యం కాలేదు.. ఈ కారణంగానే భీమవరం వరకు పొడిగించే ఆలోచనను రైల్వేశాఖ విరమించుకుంది. ఈ క్రమంలో రైలును మచిలీపట్నం వరకైనా పొడిగించాలని ముందు ఆలోచన చేశారు.

ఈ నెలాఖరు నాటికి పనులను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు రైల్వే అధికారులు. అలాగే ట్రాక్ పటిష్టత పనులు కూడా చేస్తున్నారు.

ప్రస్తుతం విజయవాడ నుంచి నడిచే ఈ వందేభారత్ రైలు రాత్రి 9.30 గంటలకు చెన్నై చేరుతుంది. విజయవాడలో సాయంత్రం 3.30 గంటలకు బయలుదేరుతుంది. ఈ సమయాల ప్రకారమే నరసాపురం - విజయవాడ మధ్య నడుస్తుంది. ఈ రైలు విజయవాడకు ఉదయం 11.30 గంటలకు చేరుకుంటుంది.. అక్కడి నుంచి గంటన్నర వ్యవధిలో నరసాపురం చేరుకుని తిరిగి 2 గంటలకు బయలుదేరే విధంగా ప్లాన్ చేయనున్నారు. ఇప్పటికే దక్షిణమధ్య రైల్వే ఈ షెడ్యూల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తైన తర్వాత రైల్వే బోర్డు కూడా ఆమోదిస్తే వచ్చే నెల నుంచే జిల్లా వాసులకు వందే భారత్ రైలు అందుబాటులోకి రానుంది. ఈ రైలు అందుబాటులోకి వస్తే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు.

# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..



మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.







పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే







మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.

ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..





అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, పైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి ఫైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..









స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పోగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పామోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.

కణ పునరుత్పత్తి.. పామో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.

చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పామోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పామోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.



తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..



గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.



గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.

గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.



యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.



క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

# పిల్లల జుట్టు తెల్లబడిందా..?





వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.





ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి.

నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.

ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.

కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం. మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..

షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, దయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.








కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హెూల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.

# ఇండస్ట్రీని షేక్ చేసిన చైనీస్ 'డీప్‌సీక్'..

## ఇండియాలోనూ సొంత ఏఐ మోడల్.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన!

చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ డీప్‌సీక్.. ఏఐ ఇండస్ట్రీని షేక్ చేసిన సంగతి తెలిసిందే. యాపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ డౌన్‌లోడ్స్‌లో నం.1 గా నిలిచింది. చాట్‌జీపీటీ కంటే తక్కువ వ్యయంతో ఆర్1 మోడల్ తీసుకురాగా.. ఇది మంచి పనితీరు కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇండియాలోనూ ఏఐ మోడల్‌పై కేంద్ర మంత్రి కీలక ప్రకటన చేశారు.



చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. డీప్‌సీక్ ఇటీవల ఆర్1 పేరిట ఏఐ మోడల్ తీసుకురాగా.. అమెరికా టెక్ ఇండస్ట్రీని షేక్ చేసేసింది. నిన్న కాక మొన్న అమెరికా టెక్ స్టాక్స్ కుదేలయ్యాయి. చిప్ మేకర్, ఏఐ ఆధారిత కంపెనీ ఎన్విడియా స్టాక్ ఏకంగా 17 శాతం పడిపోగా.. మార్కెట్ విలువ ఏకంగా రూ. 51 లక్షల కోట్లకుపైగా పతనమైంది. ఇండియాలోని ఏఐపై పనిచేసే పలు స్టాక్స్ కూడా 20 శాతం వరకు పడిపోయినవి ఉన్నాయి. అతి తక్కువ ఖర్చుతో రూపొందించిన డీప్‌సీక్ ఆర్1 మోడల్.. అమెరికా ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీతో సమానంగా ఫలితాలు ఇస్తోంది. దీంతోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

ఒకప్పుడు ఆర్టిఫిషియల్ రంగంలో ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ సంచలనం కాగా.. ఇప్పుడు డీప్‌సీక్ ఆర్1 మోడల్ సంచలనంగా మారింది. చాట్‌జీపీటీ తర్వాత గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటివరకు ఈ రంగంలో అమెరికానే ఆధిపత్యం చెలాయిస్తూ వస్తుండగా.. ఒక్కసారిగా వచ్చి సంచలనం సృష్టించింది చైనా డీప్‌సీక్. ఇతర ఏఐ మోడల్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు వసూలు చేస్తుండగా.. డీప్‌సీక్ దీనికి భిన్నంగా ఫ్రీగా అందిస్తుంది. ఈ క్రమంలోనే గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకెళ్తోంది.

అయితే.. ఏఐ రంగంలో అమెరికా, చైనా దూకుడు ప్రదర్శిస్తుండగా భారత్ నుంచి ఎప్పుడు సొంత ఏఐ మోడల్ వస్తుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిపై కీలక ప్రకటన చేశారు. ఏఐ విషయంలో.. అమెరికా, చైనా మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్న తరుణంలో స్పందించిన ఆయన.. 'రానున్న కొద్ది నెలల్లో భారత్ సొంత జెనరేటివ్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతుందని' వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాంక్లేవ్‌లో ఆయన ఇలా ప్రకటన చేశారు. మన దేశ అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు కేంద్ర మంత్రి.

పూర్తిగా ఇండియా ఏఐ కంప్యూటర్ సామర్థ్యంతోనే కొత్త ఏఐ మోడల్ రూపొందనుందని తెలిపారు. మన దేశ భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. చాలా తక్కువ ఖర్చుతోనే భారత్ ఏఐ మోడల్ రూపొందిస్తుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భారతదేశ అవసరాల కోసం అభివృద్ధి చేయనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్ కోసం దాదాపు 19 వేల అవసరం పడతాయన్నారు. దీంట్లో 15 వేలు హై ఎండ్‌వి అన్నారు. ఇప్పటివరకు ఆరుగురు డెవలపర్స్‌ను తాము గుర్తించామని.. రానున్న 8-10 నెలల్లోనే కొత్త ఏఐ మోడల్ రెడీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అప్పుడు ఏఐ రంగంలో దూసుకెళ్తున్న అమెరికా, చైనా సరసన భారత్ నిలుస్తుందన్నారు.




# యూపీఐ కొత్త రూల్.. ఫిబ్రవరి 1 నుంచి ఈ పేమెంట్లు చేయలేరు.. డబ్బులు పంపినా..!

దేశంలో ఇప్పుడు యూపీఐ పేమెంట్లు .. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను పూర్తిగా మార్చేసిందన్న సంగతి తెలిసిందే. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన యూపీఐ.. ప్రజలకు చెల్లింపుల్ని సులభతరం, వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. యూపీఐ రూల్స్ తరచుగా మారుతుంటాయి. కొత్త కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వస్తుంటాయి. ఇప్పుడు యూపీఐ పేమెంట్స్‌పై కీలక ప్రకటన చేసింది.

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అనేది ఇండియాకు చెందిన ఇన్‌స్టంట్ పేమెంట్ సిస్టమ్. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2016లో అభివృద్ధి చేసింది. దీని ద్వారా రెండు బ్యాంక్ అకౌంట్ల మధ్య.. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి, ఒక వ్యక్తి నుంచి మర్చంట్‌కు ట్రాన్సాక్షన్స్ చేయొచ్చు. టీ తాగితే 10 రూపాయల నుంచి కూరగాయలు, ఇతర సామగ్రి కోసంబీ షాపింగ్ ఇలా వేలు, లక్షలు కూడా ఆన్‌లైన్‌లోనే యూపీఐ ద్వారా చేయొచ్చు. అయితే పేమెంట్స్ చేసే వారికి ట్రాన్సాక్షన్ ఐడీ గురించి తెలిసే ఉంటుంది. కొన్ని చోట్ల పేమెంట్ చేసిన సమయంలో ఐడీ చెప్పమని అడుగుతుంటారు. ప్రతి ట్రాన్సాక్షన్‌కు ఈ ఐడీ ఆటోమేటిక్‌గా తయారవుతుంటుంది. ఏ రెండు ఐడీలు సేమ్ ఉండవు.

సాధారణంగా ఈ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలు అల్ఫాన్యూమరిక్ అంటే.. అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండేలా జనరేట్ అవుతాయి. కొన్ని సందర్భాల్లోనే స్పెషల్ క్యారెక్టర్లు కూడా కలగలిపి ఉన్న ఐడీలు జనరేట్ అవుతుంటాయి. అయితే ఇప్పుడు ఇలాంటి యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలకు సంబంధించి.. కొత్త రూల్ తీసుకొచ్చింది. ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇకపై ట్రాన్సాక్షన్ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉంటే ఆ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

> యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని తాజాగా.. యూపీఐ వ్యవస్థలో భాగస్వామ్యం అయిన అన్ని డిజిటల్ పేమెంట్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలకు తెలిపింది. ఇకపై కేవలం అల్ఫాన్యూమరిక్ ట్రాన్సాక్షన్ ఐడీలను మాత్రమే తాము అనుమతిస్తామని.. అదే సమయంలో స్పెషల్ క్యారెక్టర్స్ కలిగి ఉంటే ఆ ట్రాన్సాక్షన్స్ డిక్లైన్ (తిరస్కరణ) అవుతాయని వెల్లడించింది. యూపీఐ పేమెంట్స్ చేసేందుకు ప్రస్తుతం ఎక్కువగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్నప్పటికీ.. ఇంకా చాలానే యాప్స్ ఉంటాయి. క్రెడ్, ఫ్రీఛార్జ్, నవీ, వన్‌కార్డ్, బజాజ్ ఫిన్‌సర్వ్, ధని, బిగ్‌క్యాష్ వీటితో పాటుగా పలు బ్యాంకులు ప్రత్యేకంగా పేమెంట్ యాప్స్ తీసుకొచ్చాయి. వీటన్నింటిలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది. ఇదే సమయంలో కొద్ది మంది మినహా దాదాపు అందరు భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు పేర్కొంది. ఈ మార్పుతో యూపీఐ యూజర్లకు భద్రత పెరుగుతుందని.. వ్యవస్థ మరింత మెరుగ్గా తయారవుతుందని తెలిపింది. యూపీఐ ట్రాన్సాక్షన్స్ విలువ ప్రతి నెలా పెరుగుతూ పోతున్న సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ నెలలో యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య ఏకంగా 16.73 బిలియన్లకు చేరుకుంది. దానికి ముందటి నెల కంటే ఇది 8 శాతం ఎక్కువ. విలువ పరంగా రూ. 23.25 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.

# నెలకు రూ. 10 వేల పొదుపుతోనే సాధ్యం..

మ్యూచువల్ ఫండ్స్‌లో అప్పుడప్పుడు అద్భుతాలు జరుగుతుంటాయి. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ సాధించొచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇంకొన్ని సార్లు మాత్రం ఊహించని రీతిలో భారీగా సంపాదించొచ్చు. ఇప్పుడు ఒక స్కీమ్ అదే విధంగా మ్యాజిక్ చేసింది. రూ. 10 వేల సిప్‌ను కొన్నేళ్లలోనే ఏకంగా కోట్లుగా మలిచింది. దీని గురించి తెలుసుకుందాం.

దిగ్గజ మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో ఒకటైన కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ స్కీమ్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది ఓపెన్ ఎండెడ్ హైబ్రిడ్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇది ఎక్కువగా ఈక్విటీ అండ్ ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను బ్యాలెన్స్ చేసుకుంటూ పెట్టుబడులు పెడితే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే విధంగా ఈ ఫండ్ తీసుకొచ్చింది. ఈ కారణంతోనే ఇన్వెస్టర్లకు కచ్చితత్వంతో కూడిన లాభాలు అందించడమే లక్ష్యంగా, ఈక్విటీ, డెట్ ఇలా వైవిధ్యతతో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని.. తద్వారా రిస్క్ తక్కువగా ఉంటుందని తాజాగా ఫండ్.. ప్రెస్ రిలీజ్‌లో వివరాల్ని వెల్లడించింది.

కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ అనేది అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్. ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా లాంగ్ రన్‌లో మంచి రాబడి అందించేందుకు ఉద్దేశించింది. 1993, ఫిబ్రవరి 1న ఈ స్కీమ్ లాంఛ్ అయింది. ఇక్కడ పథకానికి కొలమానంగా ఉంది. ఈ ఫండ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ అంటే నికర ఆస్తుల విలువ 2024, డిసెంబర్ 31 వరకు చూస్తే రూ. 10,747.36 కోట్లుగా ఉంది. ఇక రిటర్న్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ గత ఏడాది, మూడేళ్లు, ఐదేళ్ల వ్యవధిలో చూసినట్లయితే సగటున వరుసగా 15.23 శాతం, 11.91 శాతం, 15.53 శాతం చొప్పున ప్రతిఫలం వచ్చింది. ఇదే సమయంలో ఇక్కడ బెంచ్‌మార్క్ క్రిసిల్ హైబ్రిడ్ 35o65- అగ్రెసివ్ ఇండెక్స్ రిటర్న్స్ వరుసగా 12.69, 11.85, 14.59 శాతంగా ఉంది.

స్కీమ్ లాంఛింగ్ నుంచి చూస్తే ఈ కెనరా రాబెకో ఫండ్ సగటున 11.74 శాతం మేర రిటర్న్స్ అందించింది. అంటే పథకం ప్రారంభించిన సమయంలో ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ .10 వేలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇప్పుడు అది రూ. 3.46 లక్షలకు చేరేది. అదే సమయంలో ప్రారంభం నుంచి ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ విధానంలో పెట్టుబడి పెట్టినట్లయితే మొత్తం పెట్టుబడి 2024, డిసెంబర్ 31 వరకు రూ. 38.30 లక్షలు కాగా.. ఇది 13.90 శాతం సగటు రాబడి కింద ఏకంగా రూ. 5.80 కోట్లకు చేరేది.




అంటే 10 వేల చొప్పున సిప్ చేస్తే.. కోట్లల్లో రాబడి వచ్చిందన్నమాట. 1993లో ప్రారంభిస్తే అంటే 32 ఏళ్లలో ఇలా జరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులతో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయనడానికి ఇదే సాక్ష్యం.

ఓపిక ఉంటేనే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ఈ స్కీమ్ ఈక్విటీ పోర్షన్ మేనేజర్లుగా శ్రీదత్తా భండ్వాల్డర్, ఎన్నెట్టే ఫెర్నాండెస్ ఉండగా.. డెట్ పోర్షన్‌కు సంబంధించి అవ్నిశ్ జైన్ ఉన్నారు.

# ఖురాన్‌ను తగులబెట్టిన వ్యక్తి దారుణ హత్య.. ఎక్కడంటే?

క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా.. 2023లో పదేపదే ఖురాన్‌ను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణం అయ్యాడు. సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఈరోజు న్యాయస్థానం తీర్పు కూడా వెలువరించాల్సి ఉంది. కానీ తీర్పు ఇవ్వడానికి కొన్ని గంటల ముందే గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటి వద్దకు వెళ్లి మరీ దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని నేరుగా స్వీడన్ పోలీసులే నిర్ధారించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2023లో ఖురాన్‌ను పదే పదే తగులబెట్టి ప్రపంచ ఆగ్రహానికి కారణం అయిన ఇరాకీ క్రిస్టియన్ సాల్వన్ మోమికాను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రోజు హత్య చేశారు. నేరుగా ఆయన ఇంటి వద్దకే వెళ్లి పలువురు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారు. అయితే సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఆరోపణలు ఎదుర్కుంటున్న సాల్వన్ కేసులో.. గురువారం రోజు న్యాయస్థానం తీర్పు వెలువరించాల్సి ఉంది. కానీ ఆలోపే ఇతడు చనిపోవడంతో.. స్టాక్ హోమ్ కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఇరాకీ క్రిస్టియన్ అయిన సాల్వన్ మోమికా.. స్వీడన్‌లోని సోడర్టల్జీ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే 2023లో



అతడు పదే పదే ఖురాన్‌ను తగులబెట్టారు. తీవ్రంగా అగౌరవ పరిచారు. వాటిని వీడియోలుగా తీస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఖురాన్‌ను తగులబెడుతూ, అపవిత్రం చేస్తూ ఉన్న ఈ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈక్రమంలోనే ముస్లిం దేశాలన్నీ పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశాయి. సాల్వన్ మోమికా చేసిన పని వల్ల అనేక దేశాల్లో అల్లర్లు, అశాంతి చెలరేగగా... ఈయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా సాల్వన్ మోమికా సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టారంటూ పలువురు కోర్టును ఆశ్రయించగా.. స్టార్ హోమ్ కోర్టు విచారణ చేపట్టింది. రెండేళ్లుగా విచారణ సాగుతుండగా.. నేడు సాల్వన్ కేసులో తీర్పు వెలవడాల్సి ఉంది. ఇంతలోనే మోమికా హత్యకు గురికావడంతో.. తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం.

అయితే తీర్పుకు కొన్ని గంటల ముందే సోడర్టల్జీ నగరంలో కాల్పులు జరుగుతున్నాయని స్వీడన్ పోలీసులకు సమాచారం అందడంతో.. హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటు చేసుకోగా.. పోలీసులు వెళ్లే సరికే ఆయన చనిపోయి రక్తపు మడుగులో పడి ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాల్వన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆపై విషయాన్ని అందరికీ తెలియజేశారు.

# అమెరికా విమాన ప్రమాదం... అంతా 30 సెకన్లలోనే..

అగ్రరాజ్యం అమెరికాలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది..ఆ దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలో అధ్యక్ష భవనానికి 5 కి.మీ. దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వస్తున్న ఓ విమానం, ఆర్మీ హెలికాప్టర్ ఒక దానినొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. సమీపంలో ఉన్న నదిలో కూలిపోయాయి. ఇందుకు సంబంధించి ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది.. దీనిపై స్పందించిన ట్రంప్.. ఎదురుగా వెళ్తున్న హెలికాప్టర్ కిందకో, పైకో ఎందుకు వెళ్లలేదంటూ ప్రశ్నించారు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఒకదానినొకటి ఢీకొట్టి నదిలో కూలిపోయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలపడంతో కొత్త రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయంలో స్కిరోస్కీ హెచ్-60 ఆర్మీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఏటీసీ అధికారి.. హెలికాప్టర్ పైలట్‌కు సమాచారం ఇచ్చారు. 'మీ ముందు ఓ విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగి.. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో సందేశం పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే దుర్ఘటన జరిగిపోయింది. ఆ రెండూ ఢీకొన్నట్లు భారీ శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా నిలిచిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయినట్టు గుర్తించారు. రెండూ



18 మంది మృతదేహాలను వెలికితీశారు. ఇంకా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హెలికాప్టర్, ప్రయాణికుల విమానం ఢీకొట్టిన తర్వాత భారీ శబ్దంతో మంటలు చెలరేగడం వీడియోలో కనిపిస్తోంది. ఈ ప్రమాద కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, కేవలం 30 సెకన్లలోనే ఘోరం జరిగిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు.

కన్సాస్ నుంచి ప్రయాణికులతో వస్తోన్న పీఎస్‌ఏ విమానం ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు పైలట్‌ను రోనాల్డ్ రీగన్ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సంప్రదించారు. కొత్తగా నిర్మించిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా? అని ఢీకొట్టిన తర్వాత విమానం రెండు ముక్కలైపోగా... హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది.

మరోవైపు, విమాన ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు.

అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన... సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. విమానానికి ఎదురుగా వెళ్తోన్న విమానం కిందకు లేదా పైకి ఎందుకు వెళ్లలేదని ఆయన ఏటీసీని ప్రశ్నించారు. ప్రమాదం చోటుచేసుకున్న గగనతలం ప్రపంచంలోనే అత్యంత భద్రత, నిరంతరం పర్యవేక్షణ ఉండే అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం 5 కి.మీ. దూరంలోనే ఈ ప్రమాదం జరగడం గమనార్హం.


# అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నాను..

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయలోనూ ఆరోగ్యంగా ఉంటూ... అనేక అద్భుతమైన ఆలోచనలు చేస్తూ యువతీయువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి గతంలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పి షాక్ ఇచ్చారు. నమ్మడానికి కాస్త ఆలోచించేలా ఉన్నా.. నిజంగానే తాను అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రత్యేకంగా ఓ పుస్తకాన్నే తీసుకురాబోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయసులోనూ ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన.. అద్భుతమైన ఆలోచనలు చేస్తూ ఎంతో మంది యువతీయువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సక్సెస్ సీక్రెట్ మంత్రాలను చెబుతూ.. అప్పుడప్పుడూ కుర్రకారులో ఉత్సాహం నింపే ఈయన తాజాగా అదందరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యంగా తనకు డ్రగ్స్, గంజాయి అలవాట్లు ఉన్నాయని వివరించారు. అలాగే అమ్మాయిలను ఆకర్షించేందుకు పలుమార్లు ఎల్ఎస్‌డీ అనే నిషేధిత డ్రగ్‌ను తీసుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు.

బిల్ గేట్స్.. తన జీవితానికి సంబంధించిన కథను పుస్తకంగా మలిచారు. "సోర్స్ కోడ్" పేరుతో రాబోతున్న ఈ పుస్తకంలో తనకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా "సోర్స్ కోడ్"ను మొత్తంగా మూడు పుస్తకాలుగా తీసుకు వస్తుండగా.. మొదటిది "సోర్స్ కోడ్ - మై బిగినింగ్" పేరుతో రాబోతుంది. ఇందులో బిల్ గేట్స్ బాల్యం ఉండబోతున్నట్లు సమాచారం. అయితే చిన్నప్పుడు ఆటిజం సమస్యతో బాధ పడిన బిల్ గేట్స్ దాన్నుంచి ఎలా బయట పడ్డాడు, తనను బాగు చేయించడానికి తల్లిదండ్రులు ఎంతగా కష్ట పడ్డారో కూడా ఆయన అందులో వివరించారట.

ముఖ్యంగా స్కూలింగ్ సమయంలో బిల్




గేట్స్ చేసిన చిలిపి పనులు, ఆయన ఆహారపు అలవాట్లను కూడా తెలిపారు. ముఖ్యంగా టీనేజ్‌లో ఉండగా.. తాను అమ్మాయిలను ప్రేమలో పడేయడానికి డ్రగ్స్ కూడా తీసుకున్నట్లు ఈ పుస్తకంలోనే తెలిపారని.. పీపుల్స్ మేగజైన్ వెల్లడించింది. నిషేధిత ఎల్ఎస్‌డీ డ్రగ్‌ను పలుమార్లు రుచి చూసినట్లు కూడా బిల్ గేట్స్ వివరించారు. గంజాయి కూడా వాడినట్లు చెప్పుకొచ్చాడు. కానీ వీటి వల్ల ఏ ఒక్క అమ్మాయి కూడా తనకు దగ్గర కాలేదని.. స్పష్టం చేశారు.

అలాగే తాను మొదటి సారి మద్యం తాగిన క్షణాల గురించి సోర్స్ కోడ్ పుస్తకంలో చెప్పుకొచ్చారు. తన స్నేహితుడు పాల్ తాగమని బలవంతం చేయడంతో తొలిసారి విస్కీ తాగానని.. కానీ అది ఎక్కువై అనారోగ్యానికి గురైనట్లు కూడా వెల్లడించారు. ఇక అప్పటి నుంచి తనకు విస్కీ అంటే నచ్చదని.. ఇప్పటికీ దాని వాసన కూడా చూడలేకపోతున్నానని పేర్కొన్నాడు. ఇవి మాత్రమే కాకుండా చిన్ననాటి స్నేహితుడు ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం. తనను ఎంతగానో కలిసి వేసిందని అందులో వివరించారు. తన యవ్వనం వరకు మాత్రమే రాసిన ఈ పుస్తకం ఫిబ్రవరి 4వ తేదీన విడుదల కాబోతుండగా.. మున్ముందు రాబోతున్న పుస్తకాల్లో మిగతా విషయాలు చెప్పబోతున్నారు. అందులో ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్ లో ప్రయాణం, మెలిందా గేట్స్ తో వివాహం, దాతృత్వ కార్యక్రమాలు ఉండబోతున్నాయి.

# ఓపెన్ అయిపోయిన ఐశ్వర్యరాయ్





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ బచ్చన్, భారత క్రికెటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసలు కురిపించింది. కోహ్లీ ఆటలో కనిపించే పట్టుదల, ఆగ్రహం, ఫోకస్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఆమె వ్యాఖ్యానించింది. ఈ క్లిప్పింగ్‌ని సోషల్మీడియాలో వైరల్ చేస్తోన్న కోహ్లీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అయిపోతున్నారు. ప్రపంచ సుందరి అయిన ఐశ్వర్యరాయ్‌తో కూడా తమ అభిమాన క్రికెటర్ ప్రశంసలు అందుకున్నాడంటూ కాలర్ ఎగరేస్తున్నారు. ఐశ్వర్యరాయ్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మ్మారాయి.

ఫార్మాట్ ఏదైనా రికార్డులు క్రియేట్ చేయడమే రన్ మెషీన్ కోహ్లీ పని. ఆటతీరుతో కాదు తన ఎక్స్‌ప్రెషన్స్‌తో కూడా చాలామంది అభిమానులను సొంతం చేసుకున్నాడీ లెజెండ్. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సహచర బ్యాట్స్‌మెన్‌ని ప్రోత్సహిస్తూ పరుగులు రాబట్టే కోహ్లీ... ఫీలింగ్ సమయంలో మైదానంలో చిరుతలా కదులుతూ ఉంటారు. వికెట్ పడగానే అతడు చేసుకునే సెలబ్రేషన్స్ భలే ఆకట్టుకుంటుంటాయి. కఠిన సమయాల్లో కనబరిచే ఆవేశం ఎంతోమందికి ఇష్టం. అందుకే సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు అందరూ కోహ్లీకి అభిమానులే. తాజాగా ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ కూడా కోహ్లీపై తనకున్న అభిమానాన్ని చాటుకుంది. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐశ్వర్యరాయ్... కోహ్లీ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. 'విరాట్ కోహ్లీ ఆగ్రెసివ్ ఆటశైలి నాకు చాలా ఇష్టం. తనకు క్రికెట్ పట్ల ఉన్న అభిరుచి, పట్టుదల, ఆటపై చూపించే ఫోకస్ నిజంగా ప్రశంసనీయం' అని కొనియాడింది ఐశ్వర్య. ఇందుకు సంబంధించి క్లిప్పింగ్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా కోహ్లీ ఫ్యాన్స్ ఆ వీడియో తెగ వైరల్ చేస్తున్నారు. క్రికెట్ కింగ్ అయిన కోహ్లీని ఎవరైనా ఇష్టపడాల్సిందేనని కొందరు కామెంట్ చేస్తుండగా.. ఐశ్వర్యరాయ్ ఎలాంటి దాపరికాలు లేకుండా కోహ్లీ గురించి తన మనసులోని మాట బయటపెట్టడం అభినందనీయమని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

2017లో ముంబయిలో జరిగిన కోహ్లీ, అనుష్క వివాహ రిసెప్షన్ వేడుకలో ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్‌తో కలిసి హాజరైంది. ఈ సందర్భంగా ఆమె మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన లెహంగా ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2020లో కోవిడ్ సహాయ నిధుల కోసం నిర్వహించిన 'ఐ ఫర్ ఇండియా' వర్చువల్ కాన్సర్ట్‌లో విరాట్ కోహ్లీ, ఐశ్వర్యరాయ్ పాల్గొన్నారు.

# కిచ్చా సుదీప్‌తో సీక్రెట్ రిలేషన్ షిప్..




నేచురల్ స్టార్ నాని ఇప్పుడు 'హిట్ 3' సక్సెస్ జోష్ లో ఉన్నారు. మేడే సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబడుతోంది. రెండు రోజుల్లోనే రూ. 60 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించినట్లుగా మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేసారు. ఈ సంగతి అటుంచితే నానికి కన్నడ హీరో కిచ్చా సుదీప్ కి మంచి సాన్నిహిత్యం ఉందనే విషయం తెలిసిందే. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తమ రిలేషన్ పై నాని షాకింగ్ కామెంట్స్ చేసారు.

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఈగ' సినిమాలో కిచ్చా సుదీప్, నాని కలిసి నటించారు. 2012లో వచ్చిన ఈ చిత్రం ఎంత పెద్ద హిట్టయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పటి నుంచీ సుదీప్ – నానిల మధ్య ఫ్రెండ్ షిప్ ఏర్పడింది. ఇద్దరూ తరచుగా కలుసుకుంటూ ఉంటారు. నాని బెంగుళూరు వెళ్తే సుదీప్ ని కలుస్తాడు.. సుదీప్ హైదరాబాద్ లో ఉంటే నానిని మీట్ అవుతాడు. 'హిట్ 3' ప్రమోషన్స్ లో భాగంగా నాని ఇటీవల బెంగుళూరు వెళ్లారు. ఈ సందర్భంగా ఓ కన్నడ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు.

"కిచ్చా సుదీప్, నాని మధ్య సీక్రెట్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ ఉందనే ఓ రూమర్ ఉంది. దీనిపై ఏమంటారు?" అని యాంకర్ ప్రశ్నించాడు. నాని స్పందిస్తూ "దురదృష్టవశాత్తు ఇది నిజమే" అని అన్నారు. ఇద్దరి మధ్య లవ్ ఉందా? ఎఫైర్ ఉందా? అని అడిగితే.. అవును ఉందని జవాబిచ్చారు. సుదీప్ భార్య ప్రియాతో సహా మిగతా అందరికీ ఈ విషయం తెలుసని, తమది ఓపెన్ రిలేషన్ షిప్ అని నాని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గతంలో సుదీప్ ని కూడా ఇదే విషయం మీద ప్రశ్నించారు. "తెలుగు సినిమా యాక్టర్ నాని తరచుగా సుదీప్ ని కలవడానికి బెంగుళూరు వస్తున్నాడు. ఇద్దరి మధ్య లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ నడుస్తోందని అంటున్నారు. నిజమేనా?" అని యాంకర్ ప్రశ్నించగా.. "నేను హైదరాబాద్ వెళ్ళినప్పుడు అతన్ని కలుస్తాను. అతను ఇక్కడికి వచ్చినప్పుడు నన్ను కలుస్తాడు" అని సుదీప్ సమాధానమిచ్చారు. రీసెంట్ గా నాని చెప్పిన వీడియో క్లిప్పింగ్ కి సుదీప్ ఇంటర్వ్యూని జోడించి వైరల్ చేస్తున్నారు.

# 'పెద్ది'లో ఐటెమ్ సాంగ్?..




రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'లో ప్రముఖ నటి శ్రీలీల ఐటెం సాంగ్‌లో నటించనుందని టాలీవుడ్ వర్గాల్లో గాసిప్ చక్కర్లు కొడుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఐటెం సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారని, అయితే ఆమె ఇంకా అంగీకారం తెలపలేదని సమాచారం. ప్రస్తుతం ఈ వార్తపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇది నిజమా లేదా అన్న అనుమానాలు నెలకొన్నాయి.

పాత సినిమాలల్లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ప్రత్యేకంగా నటీమణులు ఉండేవారు. జ్యోతిలక్ష్మి, జయమాలిని, అనురాధ, సిల్క్‌స్మిత, ఆల్ఫాన్సా.. ఇలా ఎంతోమంది ఐటెం గర్ల్స్ తెలుగు సినీ ప్రేక్షకుల్ని తమ అందచందాలు, డ్యాన్సులతో అలరించారు. ఆ తర్వాత బాలీవుడ్ తారలు, ఫారిన్ అమ్మాయిలతోనూ కొన్ని సాంగ్స్ చేయించారు. అయితే కాలం మారడంతో ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్లు కూడా ఐటెం సాంగ్స్‌కి సై అంటున్నారు. ప్రేక్షకుల టేస్ట్‌కి అనుగుణంగా దర్శక నిర్మాతలు కూడా వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'పుష్ప' మూవీలో ఊ అంటావా మావ.. ఊ ఊ అంటావా మావా.. అంటూ సమంత అల్లు అర్జున్‌తో చిందులేస్తే జనాలు ఎగబడి చూశారు. అప్పటివరకు హోమ్లీ పాత్రలు, గ్లామర్ రోల్స్ చేసే సమంత ఐటెం సాంగ్ చేస్తుందంటే జనాలు నోరెళ్లబెట్టారు. తీరా సాంగ్‌లో దుమ్ములేపి ఆ చిత్ర విజయంలో కీరోల్ ప్లే చేసింది. ఇక 'పుష్ప 2'లో కిస్సిక్ అంటూ శ్రీలీల కూడా సందడి చేసింది. అయితే సమంత చూపించిన గ్రేస్ అండ్ హాట్‌నెస్‌లో సగం కూడా శ్రీలీల మ్యాచ్ చేయలేకపోయిందని చాలామంది పెదవి విరిచారు. హీరోయిన్లతో ఐటెం సాంగ్స్ చేసే ట్రెండ్‌కి మంచి రెస్పాన్స్ వస్తుండటంతో మేకర్స్ దానిపై ఫోకస్ పెట్టారు. రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది'లోనూ మంచి ఐటెం సాంగ్ ఉందట. దీనికోసం మేకర్స్ శ్రీలీలని తీసుకున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2'లో నిరాశ పరిచినా ఈ మూవీలో తన గ్రేస్, హాట్‌నెస్‌తో రెచ్చిపోవాలని శ్రీలీల ఫిక్స్ అయిందట. అటు రామ్‌చరణ్ మంచి డ్యాన్సర్ కావడంతో ఆ విషయంలో తనకి పోటీ ఇచ్చేందుకు తెగ కష్టపడుతోందట. ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఫుల్ ఎనర్జిటిక్ మాస్ పాట ప్రేక్షకులకి పూనకాలు తెప్పించేలా ఉంటుందని అంటున్నారు. శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్ కావడంతో ఇద్దరి స్టెప్పులతో థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని అంటున్నారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

'గేమ్ ఛేంజర్' నిరాశపరచడంతో 'పెద్ది'పై రామ్‌చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. రంగస్థలం తరహాలో రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టేస్తున్నాడు. ఇటీవల వదిలిన గ్లింప్స్‌లో ఆయన లుక్, పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. చివర్లో చెర్రీ కొట్టే క్రికెట్ షాట్ అయితే నెక్ట్స్ లెవల్. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు శ్రీలీల నటించిన 'రాబిన్‌హుడ్' మూవీ ఇటీవలే విడుదలైన డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె రవితేజతో 'మాస్ జాతర'లో నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక బాలీవుడ్‌లోనూ వరుస ఆఫర్లు దక్కించుకుంటూ దూకుడు మీదుంది ఈ డాక్టరమ్మ.

# ఇంట్రెస్ట్ లేదు



తమిళ నటుడు అజిత్ కుమార్ తాజాగా రాజకీయాలపై స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చని, నటీనటులపై ఎలాంటి ఆంక్షలు లేవని చెప్పారు. తన స్నేహితుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. అయితే, తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చే నటులకు తాను పూర్తిగా మద్దతు ఉంటానన్నారు. వ్యవస్థలో మార్పు తేవాలన్న నమ్మకం ఉన్నవారెవరికైనా విజయం లభించాలని ఆకాంక్షించారు అజిత్.

తమిళనాడులో రాజకీయాలకు, సినీ రంగానికి అవినాభావ సంబంధముంది. సినీ రంగం నుంచి వచ్చి ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత ముఖ్యమంత్రులై ఆ రాష్ట్రానికి దశాబ్దాల పాటు సేవలందించారు. సూపర్‌స్టార్ రజినీకాంత్ కూడా రాజకీయాల్లో వస్తానని ఫ్యాన్స్‌ని ఊరించి ఊరించి చివరికి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తాజాగా నటుడు విజయ్ సొంత పార్టీ పెట్టుకుని 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలోనే స్టార్ అజిత్ పొలిటికల్ ఎంట్రీలపైనా చర్చ జరుగుతూ వస్తోంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆమె వారసురాలిగా అజిత్ అన్నాడీఎంకే పగ్గాలు చేపట్టనున్నాడంటూ అప్పట్లో వార్తలొచ్చినా అది జరగలేదు. ఓవైపు సినిమాలు, మరోవైపు కారు రేసులతో అజిత్ తీరిక లేకుండా గడుపుతున్నాడు. సినీ రంగంలోకి వచ్చి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడిన అజిత్ రాజకీయాపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావొచ్చని.. ఇందులో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవన్నా అజిత్ కుమార్. తన మిత్రుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం సాహసోపేతమైన నిర్ణయన్న అజిత్... తనకు మాత్రం రాజకీయాల్లోకి రావాలన్న ఆశ లేదన్నారు. రాజకీయాల్లోకి వెళ్లాలనుకునే నటులకు తాను మద్దతు ప్రకటిస్తానని అన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురాగలననే నమ్మకం ఉన్నవారు ఎవరైనా సరే విజయం సాధించాలని కోరుకుంటానన్నారు. పద్మభూషణ్ అవార్డు తీసుకోవడానికి రాష్ట్రపతి భవన్‌కి వెళ్లినప్పుడు అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి తాను ఆశ్చర్యపోయానని అన్నారు అజిత్. రాజకీయ నాయకులు ఎలాంటి జీవితం గడుపుతున్నారో అప్పుడే తనకు అర్థమైందన్నారు. 140 కోట్ల జనాభా కలిసిన మనదేశంలోని విభిన్న జాతులు, మతాలు, కులాలు, భాషలకు చెందిన వారిని ఏకతాటిపై నడిపించడం కేవలం రాజకీయ నేతలకే సాధ్యమని అభిప్రాయపడ్డారు.

# అందరూ చెడ్డవారు కాకపోవచ్చు..



'ఊటీ నుంచి కోయంబత్తూరు వెళ్లాలని ఈ రోజు త్వరగా లేచాను.. సాయంత్రం షూట్ ఉందని అలానే ఫ్లైట్ పట్టుకుని హైదరాబాద్‌కు వచ్చాను.. కానీ కొన్ని కారణాల వల్ల ఆ షూటింగ్ క్యాన్సిల్ అయింది.. షూటింగ్ ఎలాగూ క్యాన్సిల్ అయింది కదా అని ఇంటికి వెళ్లాను.. ఇంట్లో చేయాల్సిన పనులు, పెండింగ్ వర్క్స్ చూసి షాక్ అయ్యాను.. షూటింగ్ ఉన్నప్పుడు ఇలాంటివేమీ గుర్తుకు రావు.. అంతా సవ్యంగానే ఉందనిపిస్తుంది..

కానీ సడెన్‌గా ఇలా షూటింగ్‌లకు గ్యాప్ వస్తే.. బ్రేక్ దొరికితే మాత్రం చేయాల్సిన పనులన్నీ గుర్తుకు వస్తాయి.. ఇక మా చెల్లి బర్త్ డే అని సాయంత్రం ఫోన్ చేశా.. అలా మాట్లాడుకుంటూ టైం గడిచిపోయిందంతే.. అలా కాలం త్వరత్వరగా గడిచిపోతోందంటే నేను మంచి లైఫ్‌ను లీడ్ చేస్తున్నాను అని అర్థం.. ఆ తరువాత కొన్ని ట్వీట్లకు రిప్లై ఇచ్చాను.. వర్కౌట్లు చేయడానికి టైం దొరకలేదు అని కార్డియో మాత్రమే చేశాను..

డిన్నర్ చేశా.. మళ్లీ మమ్మీ, చెల్లితో మాట్లాడా.. ఆ తరువాత నిద్రపోయాను.. చిన్న పిల్లలకు, అమ్మాయిలకు నేను ఓ సలహా ఇస్తున్నాను.. మీరు ఎవరితో ఫ్రెండ్ షిప్ చేస్తున్నారో కాస్త చూసుకోండి.. ఎవ్వరూ చెడ్డవారు కాకపోవచ్చు కానీ.. ఆ వ్యక్తి నీకు అంత మంచి వారు కాకపోవచ్చు.. ఈ రోజు నీ ఫ్రెండ్ కావొచ్చు.. రేపు నీ ఫ్రెండ్ కాకపోవచ్చు.. ఎవరితో ఫ్రెండ్ షిప్ చేయాలనేది జాగ్రత్తగా ఎంచుకోండి.. మీ తల్లిదండ్రుల్ని గౌరవించండి.. ఈ ప్రపంచంలో మనల్ని ఎక్కువగా ప్రేమించేది వాళ్లే.. వారి మాటలను గౌరవించండి.. పాటించండి.. వారిని, వారి ప్రేమను లైట్ తీసుకోకండి.. వారిచ్చే సలహాలతో ముందుకు వెళ్లండి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మిక ఫుల్ స్వింగులో దూసుకుపోతోంది. పుష్ప 2, యానిమల్, ఛావా అంటూ రష్మిక బాలీవుడ్‌లో దుమ్ములేపేసింది. ఇక ఇప్పుడు విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్‌లో రష్మిక హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్టు సమాచారం.

# తెరపైకి కోలీవుడ్ హీరో!



విరాట్ కోహ్లీ... ప్రపంచ క్రికెట్లో పరిచయం అక్కర్లేని పేరు. రన్ మెషీన్‌గా ప్రసిద్ధి చెందిన కోహ్లీ సృష్టించిన రికార్డులు, అన్నీ ఇన్నీ కావు. క్రికెట్ దేవుడిగా కీర్తనలు అందుకున్న సచిన్ టెండూల్కర్‌నే దాటేసి ఎవరికీ సాధ్యంకాని ఎన్నోఅద్భుతాలు చేశాడు. వన్డే క్రికెట్‌లో 50 సెంచరీలు సాధించిన ఏకైక క్రికెట్‌గా రికార్డులకెక్కాడు. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్ ఏదైనా కోహ్లీ గ్రౌండ్ దిగాడంటే దబిడిదిబిడే. ప్రపంచంలోని మేటి బౌలర్లందరినీ చితక్కొడుతూ రికార్డుల మీద రికార్డు నెలకొల్పుతూ మళ్లీ ఇలాంటి క్రికెటర్ రాబోడు అంటూ విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్‌లో కోహ్లీ రికార్డులకు కొదువలేదు. 18 ఏళ్లుగా ఒకే జట్టుకి ఆడుతున్న ఏకైక క్రికెటర్‌గానే కాదు.. అత్యధిక పరుగుల రికార్డు సైతం అతడిపైనే ఉంది. గతేడాది టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, వన్డే, టెస్టు ఫార్మాట్లతో కొనసాగుతున్నాడు.

ఇంతటి ప్రసిద్ధి చెందిన కోహ్లీ లాంటి క్రికెటర్ జీవితాన్ని బయోపిక్‌గా తీస్తే ఎంతోమందికి ఇన్‌స్పిరేషన్‌గా ఉంటుంది. గతంలో మహేంద్రసింగ్ సింగ్ ధోనీ బయోపిక్ మంచి విజయం సాధించగా.. ఇప్పుడు కోహ్లీ బయోపిక్ కూడా పట్టాలెక్కనుందని వార్తలొస్తున్నాయి. ఇందులో రామ్‌చరణ్ నటించనున్నాడంటూ కొంతకాలంగా ప్రచారం జరగ్గా.. ఇప్పుడు మరో హీరో పేరు తెరపైకి వచ్చింది. అతడే కోలీవుడ్ హీరో శింబు. దానికి ఓ కారణం కూడా కోహ్లీయే. తాజాగా ఓ చాట్ షోలో పాల్గొన్న విరాట్ కోహ్లీని మీకు ఇష్టమైన సాంగ్ ఏమిటి అని యాంకర్ అడగ్గా... శింబు నటించిన 'పాతు తల' సినిమాలోని 'నీ సింగం ధాన్' అని చెప్పాడు. ఆ సాంగ్ అంటే తనకు చాలా ఇష్టమని దాన్ని రిపీట్ మోడ్‌లో వింటానని చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను ఆర్సీబీ తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌ని రీషేర్ చేసిన శింబు.. 'నువ్వు నిజంగానే సింహానివి' అంటూ కోహ్లీని ఉద్దేశించి కామెంట్ చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. దీంతో విరాట్ కోహ్లీ బయోపిక్‌లో నటించేది శింబు అంటూ నెటిజన్లు వైరల్ చ్ఛేన్నారు. శింబు నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కమల్ హాసన్ ఇచ్చిన జాకెట్ వేసుకుని ఇన్‌స్టాలో ఫోటో షేర్ చేశాడు. ఆ లుక్ సరిగ్గా విరాట్‌లాగే ఉండటంతో.. కోహ్లీ బయోపిక్‌లో హీరో ఫిక్స్ అయిపోయాడంటూ నెటిజన్లు అంటున్నారు. మరి దీనిపై శింబు, విరాట్ ఎలా స్పందిస్తారో చూడాలి.

దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న కోహ్లీ బయోపిక్ అంటే దానికుండే క్రేజే వేరుగా ఉంటుంది.

# రెండు రోజుల్లో ఎంత కొల్లగొట్టాడంటే?



నాని హిట్ 3 చిత్రానికి ఓ మోస్తరుగా మంచి రివ్యూలు వచ్చాయి. హిట్ 3 చిత్రానికి పర్వాలేదనే టాక్ రాగా.. రెట్రో సినిమాకు మాత్రం బిలో యావరేజ్, యావరేజ్ టాక్ వచ్చింది. ఇక రెట్రో లాంటి స్లో నెరేషన్ ఉన్న చిత్రాలు తెలుగులో ఆడటం చాలా అరుదున్న సంగతి తెలిసిందే. హిట్ 3 లాంటి మాస్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలనే ఎక్కువగా చూస్తారు. అసలే కొన్ని రోజులుగా థియేటర్లలో జనాలు లేక, రాక టాలీవుడ్ వెలవెలబోయింది. ఇక ఈ హిట్ 3 సినిమాతో జనాలు మళ్లీ థియేటర్లలో సందడి చేస్తున్నారు.

నాని హిట్ 3 చిత్రానికి మంచి ఓపెనింగ్స్ వచ్చాయని, నెంబర్ వన్ ఇండియన్ మూవీ అని కూడా పోస్టర్లో వేసుకున్నారు. డే వన్ దాదాపు 43 కోట్ల రేంజ్‌లో వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక సూర్య చిత్రానికి 45 కోట్ల రేంజ్‌లో గ్రాస్ వచ్చిందని ప్రకటించారు. రెట్రో చిత్రానికి ఎలాంటి బజ్ లేకపోయినా, టాక్ రాకపోయినా అంత ఎలా వస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. హిట్ 3 పోస్టర్‌ను చూసి రెట్రోకి కాస్త ఎక్కువ వేయాలని అలా వేసినట్టుంది అంటూ ట్రోలింగ్ చేస్తున్నారు. ఇంత వరకు అయితే రెట్రో రెండో వసూళ్లకు సంబంధించిన లెక్కల్ని అయితే బయట పెట్టలేదు.

హిట్ 2 చిత్రానికి రెండో రోజు కూడా మంచి వసూళ్లు వచ్చాయి. దాదాపు 20 కోట్ల వరకు రాబట్టింది. అలా రెండ్రోజుల్లో ఈ హిట్ 3 చిత్రం 62 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి ప్రకటించారు. చూస్తుంటే ఈ చిత్రం వీకెండ్ లోపే 90 నుంచి వంద కోట్లు కొల్లగొట్టేలా ఉంది. ఇక వచ్చే వారం కూడా పెద్ద చిత్రాలేవీ లేకపోవడంతో హిట్ 3కి మరింత కలిసి వచ్చే అవకాశం ఉంది. నాని మాత్రం ఇప్పుడు చెప్పి మరీ హిట్లు కొడుతున్నాడు. అటు నిర్మాతగా, ఇటు హీరోగా నాని దూసుకుపోతోన్నాడు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం అంటూ ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టాడు. ఇక నిర్మాతగా కోర్ట్ మూవీతో నాని మీద మరింత గౌరవం పెరిగిపోయింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,